క్లుప్తంగా

శరన్నవరాత్ర ఉత్సవాలకు రాట ముహూర్తం



రాట ముహూర్తం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు గోపాల రామానాయుడు వీధిలో దుర్గమ్మ ఆలయం వద్ద శరన్నవరాత్ర ఉత్సవాలకు రాట ముహూర్తం శనివారం నిర్వహించారు. శ్రీదేవి బాలభక్త సంఘం ఆధ్వర్యంలో గత 64 ఏళ్లుగా శరన్నవరాత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మధురపూడి: కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చారని ఎంఈఓ టి.కుశలవ దొర అన్నారు. శనివారం ఇస్రో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు పాల్గొన్నారు. కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కణుపూరు జెడ్పీహెచ్ స్కూల్, ప్రైవేటు సంస్థలైన సరస్వతి, సిద్ధార్థ, షిర్డీసాయి విద్యార్థులు రాణించారన్నారు. వీరికి ఈ నెల 8న రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో శాస్త్రవేత్తల చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నారు.

విద్యార్థులతో అమృత కలశయాత్ర



రంపయర్రంపాలెంలో అమృత కలశయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలశయాత్ర నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తిని, సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠశాల హెచ్ఎం గంధం ప్రమీలారాణి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు ముగ్గులు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ప్రసాద్, నాగభూషణం, లక్ష్మీనారాయణ, వరలక్ష్మీ, ఆంజనేయులు, ఎమ్ఎస్ రత్నరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

న్యాయమూర్తి పి.చైతన్య



పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న న్యాయమూర్తి పి.చైతన్య

అనపర్తి: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.చైతన్య అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న పంచాయితీ పారిశుధ్య కార్మికులను న్యాయమూర్తి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ లొల్లం భద్రం

బిక్కవోలు: మండలంలోని ఇలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ లొల్లం భద్రం నోటు పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన ఎస్వీ కృష్ణారెడ్డి తన భార్య సత్తి లక్ష్మీకాంతం పేరు మీద 500 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారన్నారు. విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పప్పు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గైట్‌లో రక్తదాన శిబిరం

రాజానగరం: గైట్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం జరిగింది. రక్తదానం ఆవశ్యకతను, రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వల్లీమాధవి విద్యార్థులకు వివరించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రి రక్తదాన నిధి వైద్యాధికారి డాక్టర్ పి. సుజాత పర్యవేక్షణలో దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ ఎంవిఎన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ప్రారంభం

అనపర్తి: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కుతుకులూరులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కృష్ణారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో పలువురు స్పెషలిస్ట్‌లు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో నిర్వహిస్తున్న శిబిరాలతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా అవతరించనుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్, ఉపసర్పంచ్ సబ్బెళ్ల నాగిరెడ్డి, ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, ఎంపీటీసీ సత్తి దొరయ్యరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారెడ్డి, వైద్యాధికారులు చాందిని కుమార్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: అందరికీ సంపూర్ణ ఆరోగ్యభాగ్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి తెలిపారు. కాండ్రేగుల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరం పేద, మధ్యతరగతి ప్రజలకు ఒక వరం అన్నారు. శిబిరంలో ఎంపీపీ కేతా తులసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ పీడీ, ప్రత్యేక అధికారి వరప్రసాద్, సర్పంచ్ కేవీవీ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకటరమణ, సచివాలయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, వీఆర్వో హరిచంద్రప్రసాద్, కేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి

రంగంపేట: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన రంగంపేటలోని మెయిన్ ఎంపీపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. శిబిరంలో 468 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్ జి.రామ్‌భాస్కర్ పాల్గొన్నారు.

బిక్కవోలు: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ బండారు రమ్య అన్నారు. శనివారం మండంలోని ఊలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో 517 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బిక్కవోలు పీహెచ్‌సీ డాక్టర్ రాజీవ్, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పెదపూడి ఎంపీపీ కేతా తులసి



ఊలపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది



రంగంపేటలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పోటీతత్వంతోనే మెదడుకు పదును



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

రంగంపేట: విద్యార్థుల్లో పోటీతత్వంతోనే మెదడుకు పదును పెరుగుతుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఉత్తమ గురువు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రంగంపేట సబ్జోన్ కన్వీనర్ మల్రెడ్డి వీర్రాజు, జిల్లా విద్యా విభాగ సమన్వయకర్త ఎల్.శ్రీనివాసరాజు, సేవా సమితి కన్వీనర్లు కె.అమరనాథ్, టి.సుబ్బారావు, పి.రాంబాబు, బాలవికాస్ గురువులు కె.భానుమతి, కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సీతారత్నం

రాజానగరం: రాధేయపాలెంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగదుల నిర్మాణానికి ఎంపీపీ మండారపు సీతారత్నం, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్నలు శనివారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పర్చడంలోను, ఆధునిక విద్యా విధానాన్ని అమలు పర్చడంలోను ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధను వారు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నురుకుర్తి దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు మండారపు వీర్రాజు, నురుకుర్తి శ్రీనివాస్, హెచ్ఎం వక్కలంక త్రినాథ్‌కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముప్పిడి ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనతోనే రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- బలభద్రపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

బిక్కవోలు: జగనన్న ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పూర్తి స్థాయి అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బలభద్రపురం గ్రామంలో ఆయన ఎనిమిదో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలందరికీ మేలు చేయాలనే ఉద్దేశంతో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ బుంగా రామారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, కాపవరం సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు మేడపాటి ఆనందరెడ్డి, చిన్నం వీర్రాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బలభద్రపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

'ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి'లో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న 'ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి' కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి నవంబరు 11వ తేదీ వరకూ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఎందుకు ఆంధ్రాకి జగన్ కావాలి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ శ్రేణులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు గత ప్రభుత్వాలకు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. సమావేశంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమల్లి మురళీమోహన్‌బాలకృష్ణారెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వల్లభశెట్టి రామసతీష్, సత్తి వెంకటరెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి, బొడ్డు ముత్యాలరావు, కర్రి శ్రీవెంకటరెడ్డి, రొంగల అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

క్రికెట్ స్టేట్ టీమ్‌కి ఎంపికైన 'నన్నయ' విద్యార్థి



సాయిశ్రవణ్‌కి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బిటెక్ సెకండియర్ విద్యార్థి టి.వి.సాయిశ్రవణ్ అండర్-19 విభాగంలో స్టేట్ టీమ్‌కి ఎంపికయ్యినట్టు వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. అక్టోబరులో ఛండీఘర్‌లో జరిగే బీసీసీఐ డొమెస్టిక్ సీజన్ వినూ మన్కడ్ ట్రోఫీలో పాల్గొంటాడన్నారు. సాయిశ్రవణ్‌ను వీసీ, రిజిస్ట్రార్‌లు అభినందించారు.

తల్లుల ఆరోగ్యం కోసమే సంపూర్ణ పౌష్టికాహారం

రాజానగరం: మాతృమూర్తులు ఆరోగ్యంగా ఉంటే భావితరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.విజయకుమారి అన్నారు. రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహిస్తున్న పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా ప్రాజెక్టు కార్యాలయంలో రాజానగరం సెక్టారు పరిధిలోని గర్భిణులకు శనివారం సామూహిక సీమంతాలు జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఏవిధంగా తోడ్పడతాయో వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు వివిధ రకాల పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం కొంతమంది చిన్నారులకు అన్నప్రాసన కూడా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మండారపు సీతారత్నం, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, సర్పంచ్ కుందేటి ప్రసాద్, సీడీపీఓ కె.నాగమణి, డిప్యూటీ తహసీల్దారు సునీత, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రాజానగరంలో గర్భిణులకు నిర్వహిస్తున్న సామూహిక సీమంతాలు

గ్యాస్ ప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్

గోకవరం: ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలను ఒక్కసారిగా నిలిపివేశారు. ఏం జరిగిందా అని ఆ మార్గంలో ప్రయాణికులు కంగారు పడుతుండగా గ్యాస్ ట్యాంకర్, గ్యాస్ సిలెండర్ లోడుతో వెళుతున్న లారీలు నిర్జల ప్రదేశంలోకి వెళ్లాయి. కొద్దిపాటి సమయంలో ఆ ప్రాంతానికి ఫైర్, పోలీసు, రెవెన్యూ, హెచ్‌పీ గ్యాస్ ప్లాంట్ అధికారులు చేరుకుని ట్యాంకర్, లారీలపై ఫైర్ సిబ్బంది నీటిని విడుదల చేశారు. ఏం జరుగుతుందో అని ఊపిరి బిగబట్టి చూస్తున్న ప్రయాణికులకు ఇది మాక్‌డ్రిల్ అని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... గోకవరం మండలం వీరలంకపల్లి గ్రామ శివారున ఉన్న హెచ్‌పీ గ్యాస్ ప్లాంట్, పోలీసు, ఫైర్, రెవెన్యూ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. స్థానిక అష్టలక్ష్మీ ఆలయం సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రయాణంలో ఉన్న గ్యాస్ ట్యాంకర్, సిలెండర్లతో వెళుతున్న లారీల నుంచి మంటలు చెలరేగితే, ప్రమాదాన్ని నివారించేందుకు తీసుకునే అంశాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అధికారులు

పంట కాలువలోకి దూసుకెళ్లిన ఆటో



గోకవరంలో పంట కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

గోకవరం: స్థానిక బీఎస్ఆర్ కళాశాల సమీపంలో శనివారం ఓ ఆటో అదుపుతప్పి పంటకాలువలోకి దూసుకు పోయింది. వివరాల్లోకి వెళితే...గోకవరం నుంచి ప్రయాణికులతో రంపచోడవరం వైపు వెళుతున్న ఆటో బీఎస్ఆర్ కళాశాల వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో జరిగిన సమయంలో ఆటోలో పలువురు ప్రయాణికులతో పాటు చిన్నారులు ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే వారిని బయటకు తీశారు. వారంతా స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సొసైటీ టర్నోవర్ రూ.20 కోట్లు

రాజానగరం: దివాన్‌చెరువులోని శ్రీహరే రామ సేవా విశాల సహకార పరపతి సంఘం టర్నోవర్ రూ.20 కోట్లకు చేరిందని, గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షలు లాభం వచ్చిందని సంఘం చైర్‌పర్సన్ గంగిశెట్టి సోమేశ్వరావు తెలిపారు. సంఘంలో శనివారం జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో సంఘం ప్రగతిని, చేపట్టబోయే కార్యకలాపాలను వివరించారు. డిపాజిట్లు రూ.11.30 కోట్ల వరకు ఉన్నాయన్నారు. సభ్యులు కట్టిన షేర్ క్యాపిటల్ పై ఇన్సెటివ్‌గా 6 శాతం వడ్డీని ఇప్పించాలని, రైతులకు ఇచ్చే రుణాలు, ఎల్‌టీ, ఎస్‌టీ తదితర రుణాల నుంచి షేర్ క్యాపిటల్‌గా 5 శాతం మాత్రమే డీసీసీబిని కోరుతూ తీర్మానించారు. గతంలో సూపర్ గ్యాస్, సైకిల్, ఫ్రిజ్, బీరువాలు, టీవీలు మొదలగు వాటి కొనుగోలుకు 225 మందికి ఇచ్చిన రూ.7.95 లక్షలు రుణాలు పాత బాకీల క్రింద ఉండిపోయాయని, వాటిని రద్దు చేయలని కోరారు.



దివాన్‌చెరువు సొసైటీ సమావేశం

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

పెదపూడి: పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని ఈటీపీఆర్డీ ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. మండలంలోని కై కవోలు గ్రామంలో శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కాఫీ విత్ క్లాప్ మిత్ర నిర్వహించారు. కార్మికులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడంతో పాటు రేడియం జాకెట్లు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. వర్మీ కంపోస్టు ఎరువుల విక్రయం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు ఆరోగ్యవంతంగా తయారుకావడానికి పారిశుధ్య కార్మికులే కారణమన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు కాఫీ తాగారు. కార్యక్రమంలో సర్పంచ్ నూని పట్టాభి రామన్న చౌదరి, సచివాలయ కార్యదర్శి తరుణ్, రాజు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న సర్పంచ్ పట్టాభిరామన్న చౌదరి తదితరులు

శ్రీరంగపట్నం సొసైటీ టర్నోవర్ రూ.12 కోట్లు

మధురపూడి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం పీఏసీఎస్(వ్యవసాయ సహకార పరపతి సంఘం) రూ.12 కోట్ల టర్నోవర్‌తో నడుస్తోందని చైర్ పర్సన్ బుద్ధా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జరిగిన సొసైటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2,643 మంది సభ్యులున్న సంఘం రైతులకు రు.12,97,64,000 రుణాలు ఇచ్చిందన్నారు. రైతుల నుంచి రికవరీ సక్రమంగా జరుగుతోందన్నారు. గతంలో జరిగిన అక్రమాల కారణంగా కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో పర్సన్లు తనకాల ప్రసాదు, డేగల వెంకట్రామయ్య, ఎంపీటీసీ తనకాల నూకరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఐఎస్‌టీఎస్‌కి ఉత్తమ కళాశాల గుర్తింపు

రాజానగరం: జాతీయ రహదారిని ఆనుకుని తూర్పుగానుగూడెంలో ఉన్న ఐఎస్‌టీఎస్ మహిళ కళాశాలకు ఏపీలో ఉత్తమ కళాశాల గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన సదరన్ ఇండియా అవార్డు ప్రదానోత్సవంలో బెస్ట్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ని తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా కళాశాల చైర్మన్ ఉపేంద్రరెడ్డి దంపతులు అందుకున్నారు.



గవర్నర్ తమిళిసై నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న ఐఎస్‌టీఎస్ చైర్మన్ దంపతులు

హడలెత్తించిన పాము

బిక్కవోలు: మండలంలోని పందలపాక కట్లమ్మ తల్లి ఆలయం వద్ద ఎనిమిది దుగుల పాము అందరినీ హడలెత్తించింది. శనివారం జనావాసాల మధ్యలో కనిపించిన పాముని చూసి అందరూ భయాందోళనలకు గురయ్యారు. పక్కనే ఉన్న డ్రైనేజీలోకి దూరిన పాము ఏ ఇంట్లో దూరుతుందోనని వణికిపోయారు. హుటాహుటీన పాములను పట్టుకునేవారిని పిలిపించారు. స్నేక్ కేచర్ పామును పట్టుకుని తీసుకెళ్లాక ఊపిరి పీల్చుకున్నారు.

వినాయకా.. సెలవిక..

రంగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు వినాయక.. ఇక సెలవిక అంటూ వినాయక నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో నెలకొల్పిన గణనాథుల నిమజ్జనాలను ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఎండా, వానలను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వేషధారణలతో యువకులు చేసిన సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం కొందరు స్థానిక చెరువుల్లో నిమజ్జనాలు జరపగా మరికొందరు రాజమహేంద్రవరం గోదావరిలో నిమజ్జనాలకు తరలివెళ్లారు. అంతకుముందు ఆయా మండపాల వద్ద లడ్డూల వేలాలను కోలాహలంగా నిర్వహించారు.



చంద్రేడులో నిమజ్జనానికి ఊరేగింపుగా తరలి వెళ్తున్న గణనాథుడు

సారా తయారీదారులపై కఠిన చర్యలు

రంగంపేట: సారా తయారీ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈబీ ఏఈఎస్ డీఎస్ఎస్‌వీ ప్రసాద్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద పలు గ్రామాల్లో పట్టుబడిన 4847.55 లీటర్ల సారాను ఎస్ఐ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 242 కేసుల్లో ధ్వంసం చేసుకున్న సారాను జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ధ్వంసం చేశామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్, ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.